'శ్రీనివాసరెడ్డిపై కేసు ఎలాపెడతారు?'

ప్రజాశక్తి - కడప అర్బన్

అంగళ్లలో జరిగిన అల్లర్ల కేసులో టిడిపి అధ్యక్షులు చంద్రబాబు నాయుడుతో పాటు 307 మందిపై కేసు నమోదు చేశారు. రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డికి సంబంధించిన కేసులో హైకోర్టులో స్క్వాష్ పిటిషన్ పై వాదనలు పూర్తయ్యాయి. సంఘటన స్థలంలో లేని వ్యక్తిపై ఎలా కేసుపెడతారని అడిషనల్ అడ్వకేట్ జనరల్‌ని హైకోర్టు బెంచ్ ప్రశ్నించింది. శ్రీనివాసరెడ్డిపై తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కోర్టు ఆదేశాలపై స్పందించిన శ్రీనివాసరెడ్డి రాష్ట్రంలో న్యాయస్థానాల వల్ల నిర్దోషులు అధర్మ బద్ధంగా పెడుతున్న అక్రమ కేసులపై పోరాడగలు గుతున్నారని పేర్కొన్నారు. వైసిపి నాయకులు ఎన్ని అక్రమ కేసులు పెట్టుకున్న చివరకు న్యాయం గెలుస్తుందని తెలిపారు.

ష్..గప్‌చుప్!

గోప్యంగా స్టాఫ్‌నర్స్‌ల రిక్రూట్‌మెంట్

118 పోస్టుల భర్తీలో నిబంధనలు గాలికి

నోటీస్‌బోర్డుకు చేరని ఖాళీల జాబితా

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వైద్యో ఆరోగ్య శాఖ రీజినల్ కార్యాలయంలో నిశ్శబ్ధం రాజ్యమేలుతోంది. ప్రభుత్వం వైద్య సేవలను మెరు గుపరచడంలో భాగంగా గతేడాది ఆగస్టులో కాంట్రాక్టు పద్ధతిన నర్సింగ్ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. స్టాఫ్‌నర్స్ మొదలుకుని ఎంపిహెచ్ఒలు ఎంఎల్‌హెచ్‌పి తదితర పోస్టులు ఉన్నట్లు సమాచారం. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ రీజినల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో దశల వారీగా నర్సింగ్ పోస్టులను భర్తీ చేసుకుంటూ వస్తోంది. గత నెల 21, 22 తేదీల్లో 313 స్టాఫ్‌నర్స్ పోస్టులను రిక్రూట్‌మెంట్ చేసింది. ఎంపికైన కొం దరు సరైన పోస్టింగ్ లభించక, ఇతర అనివార్య కారణాల రీత్యా విధులకు హాజరు కాలేకపోయిన ఖాళీలతో కలిపి తాజాగా 118 స్టాఫ్‌నర్స్ పోస్టుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియను చేపట్టింది. రోస్టర్ ప్రకారం 15 రోజులు ముందు ఉద్యోగ నియామమకాల వివరాలను నోటీస్‌బోర్డు ద్వారా వెల్లడించాల్సి ఉంది. అనంతరం కౌన్సెలింగ్ తేదీని వెల్లడించాలి. ఆర్‌డి కార్యాలయ యంత్రాంగం ఇటువంటి నిబంధనలను గాలికి వదిలేసింది. ఇటువంటి నిబంధనల్లో అభ్యంతరాలు ఏమైనా ఉంటే వెల్లడించాలని కోరాల్సి ఉందనే వాదన వినిపిస్తోంది. ఇటువంటి వాటిని సాధారణ నిబంధనల్ని విస్మరించి నచ్చిన వారిని వాట్సప్, మెస్సేజ్‌లు, ఫోన్‌ల రూపాల ద్వారా పిలుచుకుని ఇష్టారీతిన రిక్రూట్‌మెంట్ చేస్తున్నారనే విమర్శలు పెద్ద ఎత్తున ఉన్నాయి. 20 రోజుల కింద ఆన్‌లైన్ ద్వారా 22 నుంచి 26 ఖాళీలను భర్తీ చేసినట్లు సమాచారం. ఏ విధానంలో నియామకాలు చేపట్టినప్పటికి నిబంధనలు పాటిం చకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఆర్‌డి కార్యాలయం అందించే సమాచారం సాంకేతిక అవాంతరాల వల్ల ఆలస్యంగా అందితే ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి సకాలంలో కౌన్సెలింగ్ హాజరు కావడం అసాధ్యం. ఇటువంటి పరిస్థితుల్లో అర్హులైన వారికి అన్యాయం జరిగే అవకాశం ఉంటుందని ఆందోళన నెలకొంది. ఆర్‌డి కార్యాలయం రిక్రూట్‌మెంట్ వ్యవహారాల్లో నిబంధనల్ని గాలికి వదిలేయడం పరిపాటిగా మారింది. ఇటువంటి ఉద్దే శపూర్వక నిర్లక్ష్యం వెనుక మతలబేమిటో తెలి యడం లేదనే వాదన వినిపిస్తోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్లు, ప్రిన్సిపల్ సెక్రటరీ వంటి ఉన్న తాధికారులు జోక్యం చేసుకుని రిక్రూట్‌మెంట్ వ్యవహారంలో నిబంధనలు అమలు చేసి నియామకాల్లో పారదర్శకతను పాటించేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

పొదుపు సంఘాల పటిష్టతతోనే

మహిళాభివృద్ధి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, పొదుపు సంఘాల పటిష్టతతోనే సాధ్యం అవుతుందని కలెక్టర్ వి. విజయ్ రామరాజు ఆదేశించారు. శని వారం కలెక్టరేట్ స్పందన హాలులో డిఆర్‌డిఎ, మెప్మా పరిధిలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న హౌసింగ్ నిర్మాణం, లైవ్ స్టాక్, స్వయం సహాయక సంఘాల పటిష్టత, వివిధ రకాల పనుల పురోగతిపై క్షేత్ర స్థాయి అధి కారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. 'పేదల ందరికీ ఇళ్లు' గృహ నిర్మాణ పథకంలో భాగంగా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించినా గృహ నిర్మాణాలు బేస్ మెంట్ లెవెల్ ఎందుకు దాటడం లేదన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి లబ్దిదారులకు రూ.35 వేల రుణ సాయాన్ని మండల, మున్సిపాలిటీ పరిధిలోని వెంటనే మంజూరు చేయాలని ఆదేశించారు. సిఐఎఫ్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని సూచించారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమం కింద పులివెం దులలోని అన్ని మండలాలతో పాటు పెండ్లిమర్రి, విఎన్ పల్లె మండలాల వారికి కేటాయించిన పాల సేకరణ లక్ష్యాలను అధిగమించాలన్నారు. జగనన్న తోడు, ఉమెన్ ఎల్ఇడి, డిఆర్‌డిఎ ద్వారా అమలయ్యే కార్యక్రమాలను నిరవధికంగా కొనసాగించాలని పేర్కొన్నారు. ఆయా విభాగాల వారీగా నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని, లేని పక్షంలో క్రమశిక్షణ రాహిత్య చర్యలను తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పులి వెందుల నియోజకవర్గంలో అముల్ కేంద్రాలకు పాలు వేయని వారిని ఆయా కేంద్రాలకు పాలు పోసేలా ప్రోత్సహించి రైతులను లాభాల బాటలో నడిపిం చాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు స్థానికంగా ఉన్న పాల ఉత్పత్తి దారుల ద్వారానే ఆరోగ్యకరమైన పాలను సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అముల్ కంపెనీ భాగస్వామితో ముందుకు సాగుతున్న జగనన్న పాల వెల్లువ కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా నడిపించాలని పేర్కొన్నారు. జగనన్న చేయూత పథకం ద్వారా రుణాలు అందించి మహిళా పాడి రైతులు లాభాల బాటలో నడిచేలా చూడాలన్నారు. మెప్మా పరిధిలో పట్టణ ప్రాంతాల్లోనే గాక డిఆర్‌డిఎ పరిధిలో మండలాల్లో కూడా చిరు వ్యాపారులకు (స్ట్రీట్ వెండర్లు) కూడా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి పీఎం స్వనిధి, జగనన్న తోడు పథకాలతో పాటు వ్యాపారాభివృద్ధి కోసం గ్రూపుల వారీగా రుణ సదుపాయం కల్పించాలన్నారు. సభ్యులందరికీ పెన్షన్లు, ఆరోగ్యశ్రీ కార్డులు, నివాస గృహాలు అందుతున్నాయా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండస్ట్రియల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. డిఆర్‌డిఎ, మెప్మా సిబ్బంది గ్రూప్ ఫార్మేషన్, ఫైనాన్సింగ్, గ్రౌండింగ్, బుక్ కీపింగ్ మొదలైన ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. స్వయం సహాయక సంఘాలను భాగ స్వామ్యం చేస్తూ.. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా సంపూర్తి చేయాలన్నారు. సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ, డిపిఎంలు, ఏపీడీలు, ఏరియా కో-ఆర్డినేటర్లు, మెప్మా సిఎంఎస్‌లు, సిసిలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్ రామరాజు

చేనేత, హస్తకళలను ఆదరించాలి

- డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

చేనేత, హస్తకళలను ఆదరించాలని డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా కోరారు. శనివారం నేక్ నామ్ ఖాన్ కళాక్షేత్రంలో కళాభారతి చేనేత, హస్తకళల ప్రదర్శనను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకే నాగరికతను నేర్పిన భారత దేశ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రస్తుతం పాశ్చాత్య విష సంస్కృతికి బలైపోకుండా, మన దేశ సంస్కృతి, సాంప్రదాయల మేళవింపు గల వారసత్వ కళలకు జీవం పోస్తుందని తెలిపారు. దేశ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేతలు, హస్తకళలు శ్రమైక్య జీవన సౌందర్యానికి ప్రతీకలన్నారు. చేనేత వస్త్రాలు పోచంపల్లి, బెడ్‌షీట్స్, డ్రస్ మెటీరియల్స్ శారీస్, కళంకారి, ఖాదీ వస్త్రాలు, మంగళగిరి చీరలు, బ్లౌజు మెటీరీయల్స్, వరంగల్ టవల్స్, లుంగీలు, హైదరాబాద్ ఎంబ్రాయిడరీ చీరలు, గద్వాల్, చీరాల డ్రెస్ మెటీరియల్స్, చీరలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హస్తకళలు సంబంధించి కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, హైదరాబాద్ మంచి ముత్యాలు, ఖాదీ గ్రామోద్యోగ్ ఆయుర్వేద ఔషధాలు, హైదరాబాద్ బంజారా ఉత్పత్తులు, లెదర్ బ్యాగ్‌లు, జ్యూట్ బ్యాగులు, ఇమిటేషన్ జ్యూయలరీ, అలంకరణ పుష్పాలు అందుబాబులో ఉన్నాయని చెప్పారు. ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షులు జెల్ల సత్యనారాయణ, సహాయ కార్యదర్శి శనిగరం.కిశోర్, కార్పొరేటర్ అజ్మతుల్లా, షఫీ, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

చేనేత ప్రదర్శనను ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

సామూహిక నిరసనలో ఫ్యాప్టో నాయకులు

ఉపాధ్యాయుల పని సర్దుబాటును ఆపాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉపాధ్యాయుల పని సర్దుబాటును తక్షణమే ఆపాలని, బదిలీ, ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయుల వేతనాలను తక్షణం చెల్లించాలని ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా డిమాండ్ చేశారు. పని సర్దుబాటును ఆపాలని, జీవో 117 ను రద్దు చేయాలని, బదిలీ, ఉదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఫ్యాప్టో జిల్లా శాఖ ఆధ్వర్యంలో కడప లోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బి.లక్ష్మి రాజా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టి మూడు మాసాలు కూడా గడవకముందే పని సర్దుబాటు పేరుతో మళ్లీ ఉపాధ్యాయులను ఒక పాఠశాల నుంచి మరొక పాఠశాలకు నియమించడం దారుణమన్నారు. విద్యా సంవత్సరం మధ్యలో ఇలా పని సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులను వేరే పాఠశాలకు నియమించడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారన్నారు. అధికారుల, పాలకుల వైఖరి చూస్తే పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని ఎద్దేవా చేశారు. ఫ్యాప్టో జిల్లా ట్రెజరర్ వై.వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. నాడు-నేడు పేరుతో పాఠశాలలను ఒక పక్క అభివృద్ధి చేస్తూనే, మరోపక్క విద్య రంగాన్ని ప్రణాళికాబద్ధంగా నాశనం చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. తక్షణమే పని సర్దుబాటును ఆప డంతో పాటు, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోతే ఈనెల 23వ తేదీ పాఠశాల విద్య డైరెక్టర్ వద్ద 12 గంటల ధర్నా కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు, ఏపీటీఎఫ్ (1938) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్.అబ్దుల్లా, బిటిఏ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్.ఆర్.హరి కొండయ్య పాల్గొన్నారు.

అత్యుత్తమ ఫొటోగ్రఫీ శాఖగా తీర్చిదిద్దుతాం

ప్రజాశక్తి - కడప అర్బన్

డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫొటోగ్రఫీ కో-ఆర్డినేటర్ ఎంఆర్‌సి సతీష్ ఆధ్వ ర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విసి ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ హాజరయ్యారు. యూనివర్శిటీలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగుర్రే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ చారిత్రక వాస్తవాలను, అనుభూతులను అందించేదే ఫొటోగ్రఫీ అని, ఇది మానవాళికి ఒక వరమని పేర్కొన్నారు. ఫొటోగ్రఫీ మన జీవితంలో విడదీయరాని భాగమని తెలిపారు. ఫొటోగ్రాఫర్లు సెల్ఫీలు తీసుకోవడం నుంచి యుద్ధాలు, మానవ హక్కుల ఉల్లంఘనలకు డాక్యుమెంట్ చేయడం వరకు వివిధ మార్గాల్లో మాధ్యమాన్ని ఉపయోగిస్తున్నారన్నారు. పెద్ద నగ రానికి పరిమితమైన ఫొటో గ్రఫీ కోర్సు కడప విద్యా ర్థులకు అందుబాటులో ఉండడం ఒక వరమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ప్రముఖ ఫొటో ఆర్టిస్ట్ ఎల్లేశ్వ రరావు మాట్లాడుతూ ఫొటోగ్రఫీ అనేది కళ, క్రాఫ్ట్ ,సైన్స్ చరిత్ర అన్నారు. విద్యార్థులు కొన్ని నెలల పాటు తీసిన చిత్రాలను ఎంపిక చేసి బహుమతులు, సర్టిఫికెట్లను విసి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమం మీడియా ప్రతినిధులు, ఫొటోగ్రఫీ డిపార్ట్మెంట్ అధ్యాపకులు, అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తరాలకు వారధులు ఫొటోగ్రాఫర్లు

ఫొటో గ్రాఫర్లకు సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉందని, వారు రెండు తరాలకు వారధులుగా నిలుస్తున్నారని లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య అధ్యక్షులు పోతుల వెంకట్రామిరెడ్డి, ఇండియన్ నేషనల్ ట్రస్టు ఫర్ ఆర్ట్ అండ్ కల్చరల్ హెరిటేజ్ (ఇంటాక్) జిల్లా చాప్టర్ కన్వీనర్ కె.చిన్నపరెడ్డి అన్నారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీతో కలిసి ప్రపంచ ఫొటో గ్రఫీ దినో త్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక పాత కలెక్టరేట్‌లోని ఇంటాక్ కార్యాలయంలో తొమ్మిది మంది ఫొటో గ్రాఫర్లను సత్కరించారు. కార్యక్ర మంలో సంస్థల సభ్యులు రిటైర్డ్ బ్యాంకు అధికారి శైలేంద్ర, లయన్స్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఆర్. రంగ నాథరెడ్డి, కొండూరు జనార్ధన్‌రాజు, దేవతి రవి, కొం డారెడ్డి, మాకం నాగరాజు, గంగాధర్ పాల్గొన్నారు.

చెవి శస్త్రచికిత్సపై జూనియర్ డాక్టర్లకు శిక్షణ

కడప అర్బన్: చెవి శస్త్ర చికిత్సపై జూనియర్ ఇఎన్‌టి వైద్యులకు శిక్షణా సదస్సును ఏర్పాటు చేశామని విజయ ఇఎన్‌టి చైల్డ్ కేర్ ఆసుపత్రి ఎమ్‌డి డాక్టర్ వి.హరికిషన్ అన్నారు. శనివారం విజయ ఇఎన్‌టి ఆసుపత్రిలో శిక్షణ కార్యక్రమాన్ని ఎపిఎంసి పరిశీలకులు, రిమ్స్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్ డాక్టర్ భాస్కరన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వి.హరికిషన్ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజులపాటు రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గత ఏడాది శిక్షణ ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి జూనియర్ వైద్యులు హాజరయ్యారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఎపి మెడికల్ కౌన్సిల్ నుంచి సర్టిఫికెట్ అందిస్తామని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న ఇఎన్‌టి వైద్యుల సహకారంతో రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. సహకరించిన వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. చెవి ఎముక ద్వారా ఎలా శస్త్రచికిత్స చేయాలో తెలియజేశామని చెప్పారు. శిక్షణ ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. అన్నిరకాల సదుపాయాలతో శిక్షణ ఇచ్చా మని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ సతీష్, డాక్టర్ అమరనాధ్, డాక్టర్ పురుషోత్తం, ఐఎంఎ అధ్యక్షులు, సీనియర్ ఇఎన్‌టి వైద్యులు డాక్టర్ ఫరూక్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ సురేంద్రబాబు, డాక్టర్ శేషశయనారెడ్డి పాల్గొన్నారు.

జూనియర్ వైద్యులకు శిక్షణ ఇస్తున్న డాక్టర్ హరికిషన్

డిఇఒ అవినీతిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లా విద్యాశాఖాధికారి అవినీతి, అక్రమాలపై విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను సర్వేపల్లి రాధాకృష్ణన్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్ఆర్టీఎఫ్) వ్యవ స్థాపక అధ్యక్షులు ఎన్. గంగరాజు కోరారు. శనివారం కలెక్టర్ విజయరామరాజును కలిసి డిఇఒ వై.రాఘవరెడ్డి అవినీతి అక్రమాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన ఉపాధ్యాయ బదిలీలు, ఉదోన్నతులలో జిల్లా విద్యాశాఖ అధికారి భారీగా అక్రమాలకు పాల్ప డ్డారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల నుంచి పాఠశాల సహాయకులుగా ఉద్యోగోన్నతి పొందిన వారిని, వారి వినతి మేరకు రివర్షన్ ఇచ్చి 16 శాతం హెచ్‌ఆర్ఏలో నియమి ంచారన్నారు. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలుగా ఉన్న మరో కొంతమంది ఉపాధ్యాయులను ఉద్యోగోన్నతి పొందిన మూడేళ్ల తర్వాత నిబంధనలకు విరుద్ధంగా రివర్సన్ ఇచ్చి 16శాతం హెచ్‌ఆర్ఎ లో నియ మించారన్నారు. మరో ఉపాధ్యాయుడిని కమలాపురం మ ండలం నుంచి అన్నమయ్య జిల్లాలోని గాలివీడు మం డలానికి డిప్యూటేషన్ పై నియమించారన్నారు. ఇష్టా రాజ్యంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఉదోన్నతుల కౌన్సి లింగ్ లోను అక్రమాలకు పాల్పడ్డారని వాపోయారు. ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం, దుర్భాషలాడటం, వేధించడం డిఇఒకు తగదన్నారు. ఇప్పటికే పలు ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి డిఇఒ అవినీతిపై అధి కారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం తగ దన్నారు. కలెక్టర్ స్పందించి డిఇఒను ప్రత్యేకంగా విచారిస్తే ఇంకా అనేక అక్రమాలు వెలుగులోకి వస్తా యన్నారు. ఫిర్యాదు పట్ల కలెక్టర్ సానుకూలంగా స్పందించి విచారణ చేపడతామని హామీ ఇచ్చారన్నారు.

ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి - కడప రూరల్

ఖైదీల ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. ప్రదీప్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పురుషులు, మహిళ కేంద్ర కారాగారం, లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను జడ్జి సందర్శించారు. అక్కడ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. తొలుత పురుషుల కేంద్రకారాగారాలను సందర్శించారు. వసతిగదులను, వంటశాలను, ఆస్పత్రిని, పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదే శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, రక్షణ సలహా వ్యవస్థ గురించి వివరించారు. పారా లీగల్ వాలంటరీలు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విధి విధానాలు తెలియజేశారు.

నేడు నెలనెలా సీమ సాహిత్యంపై సదస్సు

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం నిర్వహిస్తున్న 'నెలనెలా సీమ సాహిత్యం' కార్యక్రమంలో భాగంగా 123వ సదస్సును ఈనెల 20న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ 123వ సదస్సులో 'డి.కె.చదువుల బాబు జీవితం- సాహిత్యం' అనే అంశంపై కర్నూలుకు చెందిన కథారచయిత, బాలసాహితీవేత్త డాక్టర్ ఎం.హరికిషన్ ప్రసంగిస్తారని తెలిపారు.

ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్‌లో తల్లిదండ్రులు, విద్యార్థులు

ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్

ప్రజాశక్తి కడప అర్బన్

హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న నారాయణ స్కూల్లో ట్విన్నింగ్ డ్రెస్ కాంపిటీషన్ శనివారం నిర్వహించారు. ప్రిన్సిపల్ గీతా ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఒకే కలర్ దుస్తులు ధరించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ స్కూలులో పిల్లలతో కలసి పా ల్గొనడం ఆనందంగా ఉందన్నారు. తమ పిల్లలతో కలసి పాల్గొనే అవకాశం కల్పించిన నారాయణ స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

పోరుమామిళ్ల : పట్టణంలోని కృష్ణశారదా డిగ్రీ కళాశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించామని కళాశాల కరెస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అజాదికా అమృత్ మహో త్సవంలో భాగంగా మేరే మాత్ మేరే దేశ్ కార్యక్రమంలో పర్యావరణం పరిరక్షణే ధ్యేయంగా ప్రతి విద్యార్థి చేత కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటించామన్నారు. పర్యావరణంలో మొక్కల సంఖ్య తగ్గితే మానవుని మనుగడ ప్రశ్నార్ధకం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర , కళాశాల ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.వి.మోహన్ రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్డు మెంబర్‌గా తుంగ కుమారి ఏకగ్రీవం

చెన్నూరు : మండలంలోని కొండపేట గ్రామంలోని(బైనపల్లి) 9వ వార్డు నెంబర్‌గా తుంగ కుమారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఎవరు నామినేషన్ వేయక పోవడంతో కుమారిని ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఈమె భర్త తుంగ చంద్ర యాదవ్ కొండపేట సర్పంచ్‌గా కొనసాగుతున్నారు.

ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపాలి

ప్రజాశక్తి-చెన్నూరు

ప్రత్యామ్నాయ పంటలైన మినుము, పెసర, జొన్న విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ ఎర్రసాని మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వ హించారు. కెసి కెనాల్‌కు సాగునీటి సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఖరీఫ్-2023 పంట నమోదు ప్రక్రియ ప్రారంభమైనందున రైతులు పంట నమోదు చేసుకోవాలని తెలి యజేశారు. రైతులు బ్యాంకులో ఈ పంట వివరాలు అప్‌లోడ్ అయిందా, లేదా అని తెలు సుకోవాలని చెప్పారు. వర్షాభావ పరిస్థితులు ఉన్నం దున ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్, విజయ్‌భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారి

సంస్థ అభివృద్ధే మన ప్రగతి

కడప అర్బన్ : విశ్వవిద్యాలయం కల్పించే ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ ఎస్ రఘునాథ రెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్స్ సెల్ ఆధ్వర్యంలో దివిస్ లేబోరేటరీ సంస్థ రిక్రూట్మెంట్ డ్రైవ్ శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు సంస్థ తనదిగా భావించి విధులు నిర్వర్తించాలన్నారు. అప్పుడే అత్యు న్నత స్థాయికి మీరు చేరుకుంటారని పేర్కొన్నారు. దివిస్ లేబరేటరీ సంస్థ ఎంఎ కలకు రావడం పట్ల అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఏ.జీ. దాము సంతోషం వ్యక్తం చేశారు. సంస్థ మానవ వనరుల విభాగం ప్రతినిధులు రవి, నవీన్ మా ట్లాడుతూ సంస్థలో ఉద్యోగం చేయడం వల్ల లభించే అవకాశాల గురించి వివ రించారు. అనంతరం విద్యార్థులకు రాత పరీక్ష ముఖాముఖి నిర్వహించారు. ఫలితాలను తర్వాత విడుదల చేస్తామని తెలిపారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- పోరుమామిళ్ల

మండలంలోని రంగసముద్రం పంచాయతీ పరిధిలో అనా రోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబానికి దమ్మనపల్లె పంచాయతీ టిడిపి అధ్యక్షులు జనార్దన్ శనివారం రూ.30 వేల ఆర్థిక సాయం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీ కుటుం బానికి తన స్నేహితుల సాయంతో రూ. 30 వేలు వసూలు చేసి అందజే శామన్నారు. ఇంకా దాతలు చేతనైనంత సాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఆర్థిక సహాయం చేసిన వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పిడికిలి

ప్రజాదృష్టి

కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కోరుతూ జిల్లా ప్రజానీకం మరోసారి ఉక్కు పిడికిలి బిగించింది. ఇటీవల మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ ఆధ్వర్యంలో మరోసారి ఉక్కుకేక పొలికేక పెట్టింది. 2024 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో మరోసారి అజెండాగా మారే అవకాశాలు పుష్కలముగా కనిపిస్తున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నాయకుని హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే మూడేళ్లలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం చేస్తామని ఇచ్చిన హామీ నీరోడుతోంది. కడప జిల్లా వాసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కానున్న నేపథ్యంలో ప్రజానీకం ఆశలు పెంచుకుంది. ఆచరణలో పరిశీలిస్తే ఇచ్చిన హామీ ఆమడ దూరంలో నిలిచిన నేపథ్యంలో మరోసారి అజెండా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో సందేహం లేదు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హామీలను నెరవేర్చాలని కోరుతూ తలపెట్టిన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉరుముతోంది. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమకు కావాల్సిన ముడిసరుకులు ఐరన్‌ఓర్, డోలమైట్ తదితర కీలక ముడిసరుకు అందుబాటులో ఉన్నప్పటికీ ఏర్పాటుకు నోచుకోకపోవడం గమనార్హం. దేశంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసిన ప్రాంతాలను పరిశీలిస్తే ఇటువంటి సదుపాయాలు, అనుకూలతలు లేని చోట ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం, లాభదాయకం కావడాన్ని గమనిస్తే అన్ని అనుకూలతలు ఉన్న కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడానికి కేంద్రంలోని బిజెపి సర్కారు పాజిబిలిటీ పేరుతో మీనమేషాలు లెక్కిస్తుండడం విస్మయాన్ని కలిగిస్తోంది, రాజకీయ లాభనష్టాలు భేరీజు వేసుకుని కేంద్రంలోని బిజెపి సర్కారు ముందుకు వెళ్తున్న సంగతి అందరికీ తెలిసిందే. రాష్ట్రంలో బిజెపికి పునాధి లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్‌ను నిర్లక్ష్యం వహిస్తోందనే వాదన వినిపిస్తోంది. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు ఉమ్మడిగా కేంద్రంపై దండెత్తడంలో విఫలమవడం వల్లే రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతోందని చెప్పవచ్చు. కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టే బిల్లులకు రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి పోటీపడి మద్దతు ప్రకటించడం విస్మయాన్ని కలిగిస్తోంది. పొరుగు రాష్ట్రమైన తమిళ నాడులో జల్లికట్టు మొదలుకుని నీట్ అమలు విషయాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసికట్టుగా పోరాడి సాధించుకోవడాన్ని గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి ఉమ్మడి పోరాటాన్ని విస్మ రించి అధికార, ప్రతిపక్ష పార్టీలు బద్ధశుత్రవులుగా మారి పరస్పరం అనుచిత పదజాలంతో దూషించుకునే స్థితికి దిగజారిన రాజకీయాలు చేయడం విడ్డూరం, ఇటువంటి రాజకీయ వాతావరణాన్ని ప్రజానీకం తీవ్రంగా గర్హించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేస్తే రాష్ట్రంలోని ధనవంతమైన ప్రాంతమైన గాజువాక తర హాలో అభివృద్ధి చెందడం తథ్యమనే అంచనాలు ఉన్నాయి. ఇటువంటి అభివృద్ధి చోధక రాజకీయాలను విస్మరించి, ప్రత్యక్ష, భౌతిక దాడుల దశకు చేరుకోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇందులో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, రెండింటి మధ్య మరో పాత్ర పోషి స్తున్న జనసేన తాన అంటే తందానా అనే రాజకీయం చేయడం జుగుత్సా కరమని చెప్పుకోవాలి. ఇప్పటికైనా అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో సాగుతున్న ప్రజా సమస్యలను ఇతివృత్తంగా చేసు కుని రాజకీయాలు నడపాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు. లేనిపక్షంలో పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకత్వాలను భవిష్యత్ తరాలు క్షమించబోవనే సంగతిని గుర్తు పెట్టుకోవాలి.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆర్‌డిఒ జి.శ్రీనివాసులు కోరారు. శనివారం స్థానిక బాలాజీ హైస్కూల్‌లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వి.మస్తాన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ని రమణారెడ్డి ఆధ్వర్యంలో శాంతిర్యాలీ నిర్వహించారు. ముందుగా ఆర్‌డిఒ శ్రీనివాసులు ఉలవపల్లి గ్రామానికి చెందిన గోపిరెడ్డి వెంకటమ్మ, వెంకటరెడ్డి జ్ఞాపకార్థం వారి మనవళ్లు, మనవరాలు అందజేసిన బాడీ ఫ్రీజర్‌ను ప్రారంభించారు. అనంతరం పావురాలను ఎగరవేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం చాలా సంతోషించదగ్గ విషయమన్నారు. చిన్నతనం నుంచే మంచి అలవాట్లను, పనులను అలవర్చుకోవాలనే సందేశంతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మానవత అధ్యక్షులు మస్తాన్‌రెడ్డి మాట్లాడుతూ సమాజం శాంతిగా ఉండాలని పిలుపు నిచ్చారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడారు. శాంతి ర్యాలీలో బాలాజీ హైస్కూల్, పద్మావతి హైస్కూల్, రేడియన్స్, టీకేఆర్ జీవనజ్యోతి, రాఘవేంద్ర హైస్కూల్ విద్యార్థులతోపాటు ఆ పాఠశాల యాజమాన్యాలు, జనరల్ సెక్రెటరీ బీటీ నర్సింహారెడ్డి, కన్వీనర్ ఓబులరెడ్డి, గౌరవ సలహాదారులు బి రవీంద్రారెడ్డి, జి నరసింహులు, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్లు, పార్థసారథి, సంజీవ రాయుడు, మహేశ్వర్ రెడ్డి, ఆనంద్ బాబు, రమణారెడ్డి, సాయి పరమేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పాలా నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు .

బాడీ ఫ్రీజర్‌ను ప్రారంభిస్తున్న ఆర్‌డిఒ శ్రీనివాసులు

వైసిపిలో సామాన్యుడికి చోటులేదు

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపిలో సామాన్యుడు, మధ్య తరగతి వారికి చోటులేదని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి తెలిపారు. ఆ పార్టీలో కోటీశ్వరులు, బిలియనీర్లు మాత్రమే చోటు ఉంటుందని విమర్శించారు. శనివారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల అఫిడవిట్ ప్రకారం జగన్ ఆస్తులు రూ.370 కోట్లు కాగా, మమతా బెనర్జీ ఆస్తుల విలువ రూ.15 లక్షలు అన్నారు. వైసిపికి చెందిన 9 మంది రాజ్యసభ సభ్యులు కోటీశ్వరులేనని తెలిపారు. వీరిలో నలుగురు బిలియనీర్లని, వారి ఆస్తులు రూ.3 561 కోట్లు అన్నారు. ఇందులో వైసిపి రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి ఆస్తి విలువ రూ.2,557 కోట్లు అన్నారు. రాజ్యసభ సభ్యుల్లో అత్యంత ధనవంతుల్లో రెండవ వ్యక్తి అన్నారు. తమది పేదల పార్టీ అని జగన్ చెప్పడం శోచనీయమన్నారు. జగన్ పాలనలో రాష్ట్రంలో భూములు, ఇసుక, మట్టి, మద్యం మాఫియా, ఎర్రచందనం, నల్లిది బియ్యం మాఫియాలు రాజ్యమేలు తున్నాయని ఆరోపించారు. ఇసుక దోపిడీ పెద్ద కుంభకోణమని విమర్శించారు. ప్రకృతి వనరులు దోపిడీ గురవుతున్నాయని తెలిపారు. జగన్ పాలనలో మహిళా సాధికారత మసకబారిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఒక్కో డ్వాక్రా సంఘానికి రూ.5 లక్షల వరకు సున్నా వడ్డీ పథకం అమలయ్యేది అన్నారు. జగన్ ప్రభుత్వం రూ.3లక్షలకు కుదించిందని తెలిపారు.

మాట్లాడుతున్న ఎన్.తులసిరెడ్డి

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు సాధ్యం

ప్రజాశక్తి - ఖాజీపేట

రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి, అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తుకు భరోసానివ్వడం తెలుగుదేశంతోనే సాధ్యమని మైదుకూరు టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని కొమ్మలూరు గ్రామంలో నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పుట్టా సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. నిరుద్యోగులకు భృతి కింద నెలకు రూ.3వేలు, మహాశక్తి ద్వారా ఆడబిడ్డ నిధి పథకం పేరుతో 18 నుండి 59ఏళ్లలో ఉన్న మహిళలకు ప్రతినెల రూ.1500, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్నా ప్రతి ఒక్కరికి రూ.15వేలు, దీపం పథకం పేరుతో ఉచితంగా ప్రతి ఏడాది ఒక కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు, అక్క చెల్లెమ్మలందరికీ ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను పుట్టా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, గ్రామ టిడిపి నాయకులు కె.శంకర్ రెడ్డి, బి.దామోదర్‌రెడ్డితో పాటు, సందుల నాగ శివారెడ్డి, హరి, సుబ్బయ్య, సారే నాయుడు, జండాల మహబూబ్ బాషా, వెంకటేష్, సీనియర్ టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుట్టాను సన్మానిస్తున్న కొమ్మలూరు ప్రజలు

వైసిపి అరాచకాలు సాగనివ్వం

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

వైసిపి నాయకుల అరాచకాలను సాగనివ్వబోమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అజ్జగుట్టు రవి తేజారెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 4న పుంగనూరులో జరిగిన సంఘటనలో అక్రమంగా తెలుగుదేశం పార్టీ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డిపై కేసు నమోదు చేశారని, హైకోర్టులో న్యాయం గెలిచిందని తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దన్న ఆదేశాలు ఇవ్వడంతో వైసిపి అరాచకాలకు ఇది మరో చెంపదెబ్బ అని వారు పేర్కొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు

మామిడి తోటల్లో కొమ్మ కత్తిరింపులు చేపట్టాలి

ప్రజాశక్తి - చక్రాయపేట

మామిడితోటల్లో కొమ్మ కత్తిరింపు చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యానశాఖాధికారి మైఖేల్‌రాజీవ్ సూచించారు. మండలంలోని కుప్పగట్టుపల్లె గ్రామం మామిడి రైతులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ మామిడి రైతులకు కాయకోత అనంతరం కొమ్మ కత్తిరింపులు చేపట్టవలసిన విధానం, ఎరువుల యాజమాన్యం, బోదో పేస్ట్ వాడకం, పైరు సాగు, తెగుళ్ల వంటి పలు అంశాలపై రైతులకు వివరించారు. ఉద్యాన శాస్త్రవేత్త శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కాయకోత అనంతరం చెట్లకు 15 నుంచి 20 రోజులు విశ్రాంతి ఇచ్చి కొమ్మ కత్తిరింపులు చేపట్టాలన్నారు. గుబురుగా పెరిగిన చెట్లల్లో సూర్యరశ్మి గాలి చెట్ల లోపలికి ప్రసరించేలా తలపై కొమ్మలను తొలగించి, పడమర దిక్కులోపల ఉన్న కొమ్మలను ఎండు పుల్లలను మీటర్ పొడవు ఆకించిన కొమ్మలను తొలగించాలని సూచించారు. కత్తిరింపులు చేసిన వెంటనే చెట్టు మొత్తం తడిచేలా 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. మామిడి రైతులు కత్తిరింపులు కచ్చితంగా చేయాలని సూచించారు. జడ్పీటీసీ సభ్యులు బి.శివ ప్రసాద్‌రెడ్డి, మండల ఉద్యాన అధికారి రెడ్డయ్య, సిఐడీఎస్ ప్రతినిధి శాస్త్రవేత్త శ్రీనివాసులురెడ్డి, హార్టికల్చర్ అసిస్టెంట్లు శ్రీకాంత్, వినోద్, శివ లలిత, అగ్రికల్చర్ అసిస్టెంట్లు ముబారక్ బాషా, శ్వేత, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఉద్యానశాఖాధికారి శ్రీనివాసులురెడ్డి

పెట్రోల్ బంకుల్లో మరుగుదొడ్ల పరిశీలన

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో ఉన్న పెట్రోలు బంకుల టాయిలెట్లను మున్సిపల్ కమిషనర్ మహబూబ్ జగన్నాథ్ శనివారం తనిఖీ చేశారు. పెట్రోల్ బంకుల టాయిలెట్ల నిర్వహణలో అశ్రద్ధ వహించరాదని సూచించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్‌పెక్టర్ మధుకుమార్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

చీనీ రైతులకు బాసట.. ఆర్‌ఎస్‌ఎస్ రీసెర్చ్ సెంటర్

సన్న, చిన్నకారు రైతుల అభ్యున్నతే లక్ష్యం : స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ రామిశెట్టి శివశంకర్

రైతులకు సూచనలిస్తున్న స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్

ప్రజాశక్తి - సింహాద్రిపురం

చీనీ తోటల సాగులో రైతులకు అనేక రకాల సూచనలిస్తూ వారికి బాసటగా నిలుస్తున్న డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్ రీసెర్చ్‌పై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. పులివెందులకు చెందిన రామిశెట్టి వీరభద్రయ్య, రవణమ్మ దంపతుల కుమారుడు శివశంకర్ చీనీ తోటల్లో తనదైన శైలిలో పరిశోధన చేసి వాటి ఫలితాలను రైతులకు వివరిస్తున్నారు. ముఖ్యంగా తన పరిశోధనా కాలంలో 40 వరకు జాతీయ, అంతర్జాతీయ పరిశోధన పత్రాలు, రెండు పుస్తకాలు కూడా రాశారు. ప్రతిష్టాత్మకమైన యుజిసి ఎమ్మార్పీ న్యూఢిల్లీ ప్రాజెక్టును పూర్తి చేశారు. పిహెచ్‌డి, యూజీసీ ప్రాజెక్టు తర్వాత దేశ అవకాశాలు వచ్చినప్పటికీ వాటిని వదులుకున్నారు. అనంతరం 2018లో సొంతంగా వ్యవసాయ క్షేత్రం ఏర్పాటు చేసి చీనీతోపాటు ఇతర పండ్ల తోటలపై శాస్త్రీయ పరిశోధనలు నిర్వహించి వాటి ఫలితాలను డాక్టర్ ఆర్‌ఎస్‌ఎస్ రీసెర్చ్ యూట్యూబ్ ఛానల్ ద్వారా రైతులకు వివరిస్తున్నారు. ముఖ్యంగా చీనీ తోటల్లో వ్యాపించే తెగుళ్ల నివారణకు రైతులకు వివరిస్తున్నారు. చీనీలో అనేక రకాల పరిశోధనలు జరిపి పరిశోధన గ్రంథాన్ని తయారుచేసి పలు రాష్ట్రాల్లోని చీనీ రైతులకు అందిస్తున్నారు. ప్రస్తుతం పులివెందులలో రైతు పరిశోధన సంస్థను ఏర్పాటు చేసి రైతులకు వారంలో మూడు రోజులు అందుబాటులో ఉంటున్నారు. చీనీ రైతుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తున్నారు. సన్న, చిన్నకారు రైతులు వ్యవసాయ రంగంలో అధిక పెట్టుబడులు పెట్టి నష్టపోకుండా లాభసాటిగా వ్యవసాయం చేసేలా తరగతులను కూడా నిర్వహిస్తున్నారు. రసాయనిక పురుగు మందులు విపరీతంగా వాడడం వల్ల భవిష్యత్తులో సంభవించే అనేక ప్రాణాంతక వ్యాధుల గురించి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారు. రైతులకు వివిధ దేశాల్లో జరిగిన పరిశోధన ఫలితాలను పలు మార్గాల ద్వారా తెలియజేస్తున్నారు.

తెగుళ్లు, యాజమాన్యంపై సూచనలు

చీనీ తోటల్లో వ్యాపించే పలు రకాల తెగుళ్లు, వాటి యాజమాన్యం పద్ధతులపై ప్రత్యేకంగా సూచనలు చేస్తున్నారు. అధికంగా ఎరువులు, మోతాదుకు మించిన రసాయనిక మందులు వినియోగించడం వల్ల పెట్టుబడి పెరిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీని నివారణకు తమ యూట్యూబ్ ఛానల్ ద్వారా తోటలు ప్రాథమిక దశ నుంచి కాయలు కోత వరకు పలు సూచనలిస్తున్నారు.

డిగ్రీ ఫలితాల్లో ప్రొద్దుటూరు విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

ఎస్‌విడిసి టౌన్‌ఫస్ట్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక గీతాశ్రమంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు సెమిస్టర్ ఫలితాల్లో టౌన్‌ఫస్ట్ సాధించి యూనివర్సిటీ స్థాయిలో మంచి ఫలితాలను సాధించారని కళాశాల కరస్పాండెంట్ అర్కటవేముల హరి నారాయణ పేర్కొన్నారు. బీఎస్సీ, బీకాం 6వ సెమిస్టర్‌లో 29 మంది విద్యార్థులు 10కి 10 జీపీఏ సాధించారన్నారు. 5వ సెమిస్టర్ బీఎస్సీ బి ఎ జెడ్‌సి విభాగంలో సుమయ యాస్మిన్ 9.83, కే.నందిని ప్రియ 9.75, డి ఆయేషా సన 9.68, నిషిత 9.41, హస్నాబాను 9.33, డి.ఆఫ్రిన్ 9.21, రెండవ సెమిస్టర్ ఫలితాల్లో బీఎస్సీ బీసీ జెడ్‌సి విభాగంలో షబానా 9.80, రిహానా 9.82, బి అనుష్క 9.28, ఎం మౌనిక 9.58, సమీయా 9.40, 4వ సెమిస్టర్ ఫలితాల్లో బీఎస్సీ బి వి జెడ్‌సి 0విభాగంలో సౌమ్య 9.67, ఎస్.కె అఫ్రీన్ 9.21, బిఎస్సీ ఎంపీసీఎస్ విభాగంలో సి.అరుణ 9.34, ఛాయాశ్రీ 9.31, కే మౌనిక 9.28, శ్రీ లక్ష్మీ ప్రసన్న 9.16, లావణ్య 9.10, బిబిఏ విభాగంలో షమీయుల 8.33 జిపిఎ సాధించారని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహమ్మద్ ముస్తఫా, వైస్ ప్రిన్సిపల్ శారద, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ రామ్మోహన్, శ్రీకాంత్‌రెడ్డి, హెచ్‌ఓడిలు గౌరీ శంకర్, విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులతో ఆర్‌టిడి కళాశాల యాజమాన్యం

ఆర్‌టిడి కళాశాల విద్యార్థుల విజయభేరి

స్థానిక రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ 2,4,5 సెమిస్టర్ ఫలితాల్లో చక్కటి ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ స్థాయిలో మంచి ర్యాంకులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ టీ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ఫస్ట్ బీకాం సెకండ్ సెమిస్టర్‌లో ఎస్. యాస్మిన్ 9.20, ఎస్.ఆఫ్రిన్ 8.60, మొదటి బిఎస్సి రెండవ సెమిస్టర్ ఫలితాల్లో యశస్విని 8.51, మైయున్ 8.17, బిఎస్సి బయోటెక్నాలజీ విభాగంలో బషీరా ఫిరోజ్ 9.56, మైధిలి 9.48, రోషన్ 9.48, బీకాం నాలుగో సెమిస్టర్ విభాగంలో మీస్నా అంజుమ్ 9.29, నీరజ్ 9.10, నీరిన్ తాజ్ 9.07, బుషరీన్ 8.7, బిఎస్సి బయో టెక్నాలజీ నాలుగు సెమిస్టర్ విభాగంలో భావన 9.30, డి మహబూబ్జాన్ 9.27, బికాం సిఏ ఐదవ సెమిస్టర్ విభాగంలో ఎస్.హలీమా 9.8, ఏవి వసుధ 9.03, మూడవ బీఎస్సీ ఎంఎస్సిఆర్ ఐదవ సెమిస్టర్‌లో జి.మెర్సి 9.67, కేవస్ హర్సి యా 9.58 జిపిఏ సాధించారని కరస్పాండెంట్ తరునేందు శేఖర్, సుబ్బ రాయుడు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

సత్తా చాటిన వేదవ్యాస విద్యార్థులు

యోగి వేమన యూనివర్సిటీ సెమిస్టర్ డిగ్రీ పరీక్షా ఫలితాల్లో శ్రీవేదవ్యాస డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచారని కరెస్పాండెంట్ ఎల్. నాగేశ్వరరెడ్డి తెలిపారు. సెకండ్ సెమిస్టర్ యం.పి.సిఎస్ విభాగంలో యస్.ముష్కాన్ 9.39, యు.నాగేశ్వరి 9.21, యం.ఎస్.సిఎస్ విభాగంలో జి.వెంకటజ్యోతి స్వరూప్ 9.41, కే.అనూష 8.91, బి.కామ్ విభాగంలో సి.పద్మజ 8.71, బి.విజయ 8.66, నాల్గవ సెమిస్టర్ యం.పి.సిఎస్ విభాగంలో వి.గాయత్రి 9.5, కే.మునిదేవి 9.32, యం.ఎస్.సిఎస్ విభాగంలో బి.శ్రీదీక్షిత 9.6, బి.గురు చైతన్య 8.82, బి.కామ్ విభాగంలో ఎ.హర్షిత 8.48, కే.నాగలక్ష్మి8.42, ఐదవ సెమిస్టర్ యం.పి.సిఎస్ విభాగంలో యల్.ప్రశాంతి 9.58, జి.నాగలక్ష్మి 9.49, యం.ఎస్.సిఎస్ విభాగంలో వి.నందిని 8.85, ఇ.కరుణకుమార్ 8.7, బి.కామ్ విభాగంలో సి.కిరణ్ 8.81, యల్.స్రవంతి 8.8 మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.సుదర్శనరెడ్డి, యస్.యస్.యస్ కో-ఆర్డినేటర్ రామలక్ష్మిరెడ్డి, నాగరాజ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

విద్యార్థులతో కళాశాల యాజమాన్యం

లేపాక్షి విద్యార్థుల విజయకేతనం

యునివర్సిటీ ప్రకటించిన ఫలితాల్లో లేపాక్షి విద్యార్థులు చక్కటి ప్రతిభ కనిపించారని కళాశాల ప్రిన్సిపల్ ఆర్.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బీకాం కంప్యూటర్స్ రెండవ సెమిస్టర్లు సుధీర్ ఆచారి 9.08, లామియా 9.87, నాలుగవ సెమిస్టర్‌లో వి కమల్ బీ 8.58, ఆసిఫ్ 8.53, ఐదవ సెమిస్టర్‌లో కే సుస్మిత 8.76, ఈ ప్రవల్లిక 8.72, బిఎస్సి ఎంపీసీ ఎస్ విభాగం రెండవ సెమిస్టర్‌లో కే తేజస్విని 8.93, పి వెంకట భార్గవి 8.44, నాలుగవ సెమిస్టర్‌లో భారతి 9.31, పి అనూష 9.22, ఐదవ సెమిస్టర్‌లో శ్రీ లక్ష్మీ ప్రియ 9.33, జె సౌజన్య 9.10, బీఎస్సీ ఎంఎస్సిఎస్ రెండవ సెమిస్టర్‌లో భారతీ లక్ష్మి 9.86, బి చైతన్య లక్ష్మీనరసింహ 9.58, నాలుగో సెమిస్టర్‌లో కే భవ్యశ్రీ 9.43, ఎం నాగలక్ష్మి 8.96, ఐదవ సెమిస్టర్‌లో ఎస్ విజయలక్ష్మి 9.45, ఏం మాధురి 9.27 జిపిఎ సాధించారని వివరించారు. ఇంతటి విజయానికి కారకులైన విద్యార్థులు, తల్లిదండ్రులకు కరస్పాండెంట్ రాఘవరెడ్డి అభినందనలు తెలిపారు.

మహిళల అభ్యున్నతి కోసమే సాధికారత శక్తి మిషన్

ప్రజాశక్తి - చాపాడు

ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మిషన్ శక్తి పథకం మహిళల అభ్యున్నతి కోసమేనని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు సాయిబాబా కల్యాణ మండపంలో శనివారం మిషన్ శక్తి మెంబర్‌గా ఎంపికైన మూలె సరస్వతికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు అధిక ప్రాధాన్యతనిచ్చి వారికి అవసరమైన పథకాలు సీఎం జగన్ ప్రవేశపెడుతున్నారన్నారు. మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిది అన్నారు. మిషన్ శక్తి ద్వారా కడప జిల్లా ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు సురేష్‌బాబు, నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, బిమఠం ఎంపిపి వీరనారాయణరెడ్డి, జెడ్పిటిసి గోవింద్‌రెడ్డి, చాపాడు ఎంపిపి లక్ష్మయ్య, ఖాజీపేట సొసైటీ చైర్మన్ రాఘవరెడ్డి, ఎస్-ఎల్ఆర్ హాస్పిటల్ వైద్యులు రామఅనిల్ కుమార్‌రెడ్డి, లాయర్ నాగిరెడ్డి, నాయకులు భరత్‌కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రఘురామిరెడ్డి, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

సరస్వతీదేవిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, నాయకులు

చాపాడులో టీ వరల్డ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

చాపాడులోని ఎపిజిబి బ్యాంక్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీ వరల్డ్‌ను ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఫ్రెంచీస్ బ్రాంచ్ టీ వరల్డ్‌ను ఏర్పాటు చేసిన నిర్వాహకులు ఎస్.మురళీధర్‌రెడ్డి, ఎస్ దేవాను అభినందించారు. పోటీ ప్రపంచంలో స్వతహాగా వ్యాపారాలు చేసుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలన్నారు. యువత భిన్నంగా ఆలోచించి ఉపాదిని పొందాలన్నారు. చిన్న వ్యాపారులు బ్యాంకర్ల సాయం పొందాలన్నారు. సొంత వ్యాపారాలతో ఇతరులకు ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, నాయకులు వెంకటసుబ్బారెడ్డి, మల్లిఖార్జునరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

కొలవలి సర్పంచు వైసిపి కైవసం

589 ఓట్లతో బొలిశెట్టి మారుతి గెలుపు - 87 శాతం పోలింగ్

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని కొలవలి గ్రామ పంచాయతీ సర్పంచుగా బొలిశెట్టి మారుతి విజయం సాధించారు. ఆ పదవికి శనివారం నిర్వహించిన ఉప ఎన్నికల్లో వైసిపి బలపర్చిన మహిళా అభ్యర్థి విజయం సాధించారు. ఒంటి గారిపల్లెలో ఒకటి, కొలవలిలో రెండు బూత్‌లు ఏర్పాటు చేశారు. కొలవలి గ్రామ పంచాయతీలో 1,294 మంది ఓటర్లు ఉండగా 1,129 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 87 శాతం ఓట్లు పోలయ్యాయి. బిజెపి నుండి ఇద్దరు అభ్యర్థులు, వైసిపి నుండి ఒక అభ్యర్థి పోటీలో నిలిచారు. వీరిలో వైసిపి మహిళా అభ్యర్థి బొలిశెట్టి మారుతి 589 ఓట్ల మెజార్టీతో గెలుపొందినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చౌడయ్య, ఎంపిడిఒ సూర్య నారాయణరెడ్డి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సిఐ నరేష్‌బాబు ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రమోహన్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. తమ పార్టీ అభ్యర్థి విజయం సాధించడంతో వైసిపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

డిక్లరేషన్ పత్రం అందుకుంటున్న మారుతి

48 ఓట్ల మెజార్టీతో కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి విజయం

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని 13వ వార్డుకు జరిగిన ఎన్నికల్లో సర్పంచు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కుమారుడు కొనిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి తన ప్రత్యర్థి పేరం బ్రహ్మానందరెడ్డిపై 48 ఓట్లతో విజయం సాధించారు. శనివారం ఉదయం 7 గంటల నుండి ఉత్కంఠగా కొనసాగిన పోలింగ్ శాతం 80.3 నమోదైంది. మొత్తం 1172 ఓట్లకుగానూ 942 ఓట్లు పోలయ్యాయి. ఇందులో హర్షవర్ధన్‌రెడ్డికి 479 ఓట్లు రాగా, ప్రత్యర్థి బ్రహ్మానందరెడ్డికి 431 ఓట్లు వచ్చాయి. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎఎస్‌పి పేరణకుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. 13వ వార్డు మెంబర్‌గా తన అఖండ విజయానికి సహకరించిన ప్రజలకు, తోటి కార్యకర్తలకు హర్షవర్ధన్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం ప్రజలకు అంకితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. తాను మొదటిసారి వార్డు మెంబర్‌గా విజయం సాధించినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు.

విజయంతో కౌంటింగ్ హాల్ నుంచి వస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

ర్యాలీని ప్రారంభించిన చైర్మన్ వరప్రసాద్

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

నా మట్టి-నా దేశం ర్యాలీ కార్యక్రమాన్ని మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వి.వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్ జుల్లా, మునిసిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి స్థానిక పూల అంగళ్ల సర్కిల్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ పూల అంగళ్ల నుంచి పాత ఆర్‌టిసి బస్టాండ్ వరకు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ర్యాలీ చేపట్టామన్నారు.

ముర్రుపాలు బిడ్డకు శ్రేష్టం

ప్రజాశక్తి - ఖాజీపేట

ముర్రుపాలు బిడ్డకు మొదటి టీకా అని, ఎంతో శ్రేష్టమని జిల్లా టీకా అధికారి డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ పేర్కొన్నారు. శనివారం ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని ఖాజీపేట మెయిన్ సచివాలయం పరిధిలో ఇబిసి కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో సాధారణ టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, చిన్నారుల తల్లులు, గర్భిణులు, మహిళలు, బాలింతలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమా మహేశ్వరకుమార్ మాట్లాడుతూ బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదన్నారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు తాగించాలన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు టీకాలు తప్పనిసరిగా వేయాలని వైద్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మునిరెడ్డి, మండల ఆరోగ్య విస్తరణాధికారి మాచనూరు రాఘవయ్య, సూపర్‌వైజర్ శోభన్‌బాబు, ఎఎన్ఎం సునీత, ఆశా కార్యకర్తలు పద్మావతి, ఝాన్సీ, అంగన్వాడీ కార్యకర్త పాల్గొన్నారు.

టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న ఉమామహేశ్వర కుమార్

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఎస్.భార్గవి కోరారు. శనివారం స్థానిక కోర్టులో బార్ అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ సెప్టెంబర్ 9న జాతీయ లోక్‌అదాలత్ జరుగుతుందని, కక్షిదారులతో మాట్లాడి కేసులను రాజీ మార్గాన పరిష్కరించుకునేలా చూడాలన్నారు. పెండింగులో ఉన్న కేసులల్లో ఏవి లోక్ అదాలత్ కిందికి వస్తాయో వారితో చర్చించాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి ఎస్.భార్గవి

గండి శ్రావణ మాసోత్సవాలు ప్రారంభం

- ప్రత్యేక పుష్పాలతో స్వామికి అలంకరణ

ప్రజాశక్తి - చక్రాయపేట

జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో శనివారం శ్రావణమాస ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 5 గంటలకు ఆంజనేయస్వామి మూల విరాట్‌కు ప్రత్యేక పూల అలంకరణతో ఆలయ ప్రధాన అర్చకుడు కేసరి స్వామి, రాజ్య స్వాములు భక్తులు అలరించేలా అలంకరణ చేశారు. జిల్లా నల మూలల నుంచి భారీగా భక్తులు రావడంతో దేవ స్థాన సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందారెడ్డి, చైర్మన్ పినుబోలు రాఘవేంద్ర ప్రసాద్, దేవస్థాన సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. డిఎస్‌పి, సీఐ, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. మొదటి శనివారమే భారీ ఎత్తున భక్తులు రావడంతో గండిక్షేత్రం కిక్కిరిసిపోయింది.

అంజన్న దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండల కేంద్రమైన సింహాద్రిపురంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి శనివారం భూమిపూజ చేశారు. మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి సతీమణి లత, మార్కెట్ యార్డ్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు రూ.30 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న ఆలయ నిర్మాణానికి దాతలు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. పూజా కార్యక్రమంలో మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ పద్మావతి, గ్రామస్తులు పాల్గొన్నారు

ఆలయం వద్ద చెక్కభజన చేస్తున్న కళాకారులు

వైభవంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

ఆకట్టుకున్న చెక్క భజనలు - పెద్ద ఎత్తున అన్నదానం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పులివెందుల మున్సిపాలిలోని వెలమవారిపల్లెలోని హనుమాన్ నగర్ కడప రోడ్డులో శనివారం శ్రీకార్యసిద్ధి ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. మహోత్స వాలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం నుంచి భారీ ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. దాదాపు 5000 మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రదర్శించిన చెక్కభజన అందరినీ ఆకట్టుకుంది.

చెంగయ్యకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - వేంపల్లె

ఆర్‌జెయుకెటి పరిధిలోని ఒంగోలు ట్రిపుల్‌ఐటిలో పనిచేస్తున్న ఆంగ్ల అధ్యాపకుడు గోళ్ల చెంగయ్యకు కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలంలోని జాగువారిపల్లె గ్రామానికి చెందిన చెంగయ్య 2017 నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్, రైతు హెచ్‌ఒడిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎపిలోని పాలిటెక్నిక్ విద్యార్థులకు రాత పరీక్షలో ఉన్న సమస్యలను అధిగమించేందుకు అవసరమైన భోధన రచన నైపుణ్యాలు అన్న అంశంపై ద్రవిడ యూనివర్సిటీలో ఆంగ్ల విభాగంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.మురళీ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో పరిశోధన చేసి హెచ్‌ఒడి పట్టా పొందారు. గోళ్ల చెంగయ్యకు డాక్టరేట్ ప్రదానం చేయడంతో జాగువారిపల్లె గ్రామస్తులతోపాటు ఒంగోలు ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ జయరామిరెడ్డి, ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటి డైరెక్టర్ సంధ్యారాణి హర్షం వ్యక్తం చేశారు.

మహారాజశ్రీ జమ్మలమడుగు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

E.P.No.27/2021

O.S.No. 25/2011

గోపిరెడ్డి వెంకట రామప్రసాదరెడ్డి, తండ్రి రామిరెడ్డి, వయస్సు 53 సంవత్సరాలు, వ్యవసాయం, జమ్మలమడుగుటౌన్ & మండల్, కడప జిల్లా.

...పిటీషనరు/డిహెచ్‌ఆర్

Vs

TO

బిల్లు సత్యరాజు, తండ్రి యోహాన్, వయస్సు సుమారు 61 సంవత్సరాలు, క్రిస్టియన్, ఎపిజిబిలో ఉద్యోగం, పెద్దపసపల మోటు, జమ్మలమడుగుటౌన్ & మండల్, కడప జిల్లా.

...రెస్పాండెంట్/ జెడిఆర్

NOTICE U/O21 RULE 22 OF C.P.C

పైన పేర్కొన్న పిటీషనరు/డిహెచ్‌ఆర్, నీవు డిక్రీ బాపతు బాకీ చెల్లించనందున , డిక్రీ అమలు కోరుచూ దాఖలు చేసిన పిటీషన్ నీ హాజరు కొరకు **23.08.2023**వ తేదీకి వాయిదా ఉన్నది. కావున ఇందుకు మీకు ఏవైన ఆక్షేపణలు ఉన్న యెడల ఆ రోజు ఉదయం గం.10.30 ని.లకు రాజశ్రీ కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకోనేది. లేనంతట విషయం మీ పరోక్షంలో తీర్మానించబడును యని తెలియ చేయుటమైనది.

వాయిదా తేది: 23/08/2023

ఎ.ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి,

వాది తరుపున అడ్వకేట్, జమ్మలమడుగు.

(రాజశ్రీ కోర్టువారి ఉత్తర్వు మేరకు)